మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :174 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 22-11-2024 పేజీలు :4 వెల : 2రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం..




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి%%నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ట్విట్టర్‌లో(ఎక్స్)లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు.కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. "రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లగచర్ల ఘటన..




నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, నవంబర్ 21: లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ పిటిషనర్ చేర్చారు. ప్రతివాదులుగా ఉన్న పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు రేపు(శుక్రవారం) విచారించే అవకాశం కనిపిస్తోంది.కాగా.. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ దాడిలో పాల్గొన్న నిందితుల్లో ఒకరు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో నరేందర్ రెడ్డి ఉన్నారు.

2లో

## డిసెంబర్ 9వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై స్పష్టత వచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి క్లారిటీ వచ్చింది. సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు ప్లాన్ చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది.డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా గవర్నమెంట్ కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో సర్పంచ్ ఎలక్షన్స్ నిర్వహించాలని భావిస్తోందట.పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. ఇంకోవైపు ప్రతిపక్షాలను కూడా టార్గెట్ చేయాలని అనుకుంటున్నారట. ఇందులో భాగంగానే కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని డిసైడ్ అయ్యారట.

## వారు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: కుల గణనపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. కుల గణన అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కొందరు దోపిడీ దారులు కులగణనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎందరు కుట్ర చేసినా కుల గణనను విజయవంతం చేస్తామని అన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని.. ముఖాముఖీ కార్యక్రమానికి రావడం జరిగిందని అన్నారు. ప్రజావాణితో పాటు.. పార్టీ భావజాలన్ని నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను,ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకున్నామని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడు గడిల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని ఉద్ఘాటించారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా..డైట్ చార్జీలు 40శాతం పెంచి అందిస్తున్నామని చెప్పారు..చాలా పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు.'రాష్ట్ర సాధనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు..ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి.. 50వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. పదేళ్లలో గ్రూప్- 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలి వదిలేశారు. బీఆర్ఎస్ నేతల కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాల భర్తీ చేస్తున్నాం. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీనీ సైతం ప్రభుత్వం కట్టనుంది. మహిళ సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. 60 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాం. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం. కుల గణన చారిత్రాత్మక విజయం. దేశానికి తెలంగాణ మోడల్‌గా కుల గణన నడుస్తుంది. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారు. వనరులు ప్రజలకు సమానంగా పంచాలని కోరుకునే వారు కుల గణనకు మద్దతు తెలపాలి" అని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## అదానీని అరెస్ట్ చేయాల్సిందే: రాహుల్ గాంధీ



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: గౌతమ్ అదానీని అరెస్ట్ చేయాల్సిందేనని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలో ముఖ్యమైన ప్రాజెక్టులు అదానీకే ఏ విధంగా దక్కుతాయని ఆయన ప్రశ్నించారు. 'సెకీ ఒప్పందాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టాలి. అదానీని అరెస్ట్ చేసి విచారిస్తే సెకీ అక్రమాలు వెలుగులోకి వస్తాయి. అదానీని అరెస్ట్ చేసే ధైర్యం ప్రధాని మోదీకి ఉందా..? అదానీ అరెస్ట్ అయితే ప్రధాని మోదీ అక్రమాలు బయటపడతాయి. అందుకే అదానీని మోదీ అరెస్ట్ చేయరు. అదానీ, మోదీ ఇద్దరూ ఒక్కటే. అదానీ విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై అమెరికా కోర్టులో కేసులు కూడా పెట్టారు. దేశంలో మాత్రం ఏ కేసు లేవు అని' రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.'గౌతమ్ అదానీ వెనక ప్రధాని మోదీ ఉ

2లో

## బీఆర్ఎస్ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, నవంబర్ 21: మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్టు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది.మహబూబాబాద్‌లో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో.. బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. మహా ధర్నాకు అనుతి ఇచ్చే వరకు కదిలేది లేదని ప్రకటించారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో.. హైకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ నేతలు. వాదనలు విన్న ధర్మాసనం.. బీఆర్ఎస్ మహా ధర్నాకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

2లో

# లగచర్ల ఘటన..

అయితే అరెస్ట్ సమయంలో పోలీసులు కనీస నిబంధనలు పాటించలేదంటూ పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీనిపై నిన్న(బుధవారం) వాదనలు ముగిశాయి. కాగా తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. నరేందర్ రెడ్డి తరపున గండ్ర మోహన్ రావు వాదనలు వినిపించారు. అరెస్టు సమయంలో పోలీసులు కనీస నిబంధనలు పాటించలేదని తెలిపారు. హత్యాయత్నం కేసు తప్ప మిగిలిన సెక్షన్‌లన్నీ 5 సంవత్సరాలలోపు శిక్ష పడేవే అని చెప్పారు. ఘటన జరిగిన రోజు సురేష్‌తో పట్నం నరేందర్ ఎన్ని కాల్స్ మాట్లాడారు హైకోర్ట్ ప్రశ్నించింది. 71 డేస్‌లో 84 కాల్స్ ఉన్నందుకు అరెస్ట్ చేయడం సరికాదని న్యాయవాది తెలిపారు. అరెస్టు విషయాన్ని కనీసం కుటుంబసభ్యులకు కూడా చెప్పలేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పులను కింది కోర్ట్ కనీసం పరిగణలోకి తీసుకోలేదని.. అరెస్ట్ గ్రౌండ్స్‌ను చూడకుండానే పట్నం నరేందర్ రెడ్డికి రిమాండ్ విధించారని తెలిపారు. పట్నం నరేందర్ ది అక్రమ అరెస్ట్ అని న్యాయవాది వాదించారు. ఎక్కడ కూడా పోలీసులు లీగల్ ప్రొసీడింగ్స్ ఫాలో కాలేదన్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారన్నారు. 11వ తేదీ సంఘటన జరిగినప్పుడు నరేందర్ రెడ్డి అక్కడ లేరని.. సురేష్ అనే నిందితుడి కాల్ డేటా ఆధారంగా అరెస్ట్ చేశామని పోలీసులు చెబుతున్నారన్నారు. 11వ తేదీ కేవలం ఒకే ఒక సారి సురేష్‌తో నరేందర్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడినట్లు చెప్పారు. సుప్రీం కోర్టు తీర్పులను ఉల్లంఘించారని పిటిషనర్ తరపు న్యాయవాది గండ్ర మోహన్ రావు వాదనలు వినిపించారు.

# బీఆర్ఎస్ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

బీఆర్ఎస్ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. ఇదేం పాలన అంటూ సీఎం రేవంత్‌పై ఘాటైన విరమ్శలు చేశారు. ఇప్పుడు అక్కడ ఎన్నికలు లేవు-మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి? అక్కడ గొడవలు ఏం జరగలేదు ?-మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు? అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతుంది ? శాంతియుతంగా సభ నిర్వహించుకుంటామంటే అవకాశం కూడా ఇవ్వని దుస్థితి ఎందుకు వచ్చింది ? ఇది ప్రజాపాలన ఎలా అవుతుంది ? ఇది ముమ్మాటికీ నిర్బంధ పాలన, నిరంకుశ పాలన, కంచెల పాలన, కక్ష్యల పాలన, ఆంక్షల పాలన.. మొత్తంగా రాక్షస పాలన.. ఖబర్దార్ రేవంత్.. ఇది తెలంగాణ. ఎంత అణచివేస్తే అంత తిరుగుబాటు వస్తుంది. జై తెలంగాణ.' అంటూ పోస్ట్ చేశారు కేటీఆర్. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం మార్కెట్‌లో ధర్నా చేపట్టనున్నారు. ఈ ధర్నాలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, హరీష్ రావు, గంగుల కమలాకర్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలు పాల్గొననున్నారు. గురువారం రాత్రికే ఖమ్మం చేరుకోనున్నారు మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్. శుక్రవారం ఉదయం 7 గంటలకు పత్తి కొనుగోలు చేయాలంటూ ధర్నా చేపట్టనున్నారు.

# అదానీని అరెస్ట్ చేయాల్సిందే: రాహుల్ గాంధీ

న్నారు. అదానీని మోదీ కాపాడుతున్నారు. చిన్న చిన్న దొంగతనాలు చేసే వారిపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతారు. అదానీపై కేసులు పెట్టరు. అదానీ విద్యుత్ అవినీతిపై పార్లమెంటు సమావేశాల్లో లేవనెత్తుతాం. అదానీని అరెస్ట్ చేయరు. ప్రధాని మోదీ ఆయనకు రక్షణ కవచంగా నిలబడ్డారు అని' రాహుల్ గాంధీ తీవ్రస్తాయిలో విరుచుకుపడ్డారు.

# శేరిలింగంపల్లి అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం.



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : బూత్ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే వారిని బూత్ అధ్యక్షులగా నియమించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్, మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా హౌజిల్లా రిటర్నింగ్ అధికారి సుభాష్ చందర్ హౌజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగుస్తున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో బూత్ అధ్యక్షుల నియామకం ఉంటుందని ,వారిని ఎన్నుకునే ప్రక్రియ విధానం గురించి వివరించడం జరిగింది,అలాగే బూత్ అధ్యక్షులుగా కార్యకర్తలకు ప్రజలకు హౌఎవరు అందుబాటులో ఉంటారో అలాంటి వారినీ నియమించాలని కోరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ . ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాఘవేంద్రరావు, కో కన్వీనర్ మణి భూషణ్, ఇంఛార్జి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, బాల్ద అశోక్, వసంత్ కుమార్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్, కృష్ణ ముదిరాజ్, నర్సింగ్ రావు, భూపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, హౌడివిజన్ నాయకులు, పాల్గొన్నారు.

# జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 21: విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందించడానికి వారిలో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడానికి చెకుముకి టాలెంట్ ఎంతో దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ప్రజల్లో శాస్త్ర సాంకేతిక విప్లవానికి బాటలు వేస్తూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్ ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఏకైక సంస్థ జన విజ్ఞాన వేదిక అన్నారు. విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించి బావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజంలో శాస్త్ర ప్రచారం శాస్త్ర దృక్పథం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి బాల్యం నుంచే విద్యార్థుల్లో మూఢనమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. మండల స్థాయి ప్రతిభా పరీక్షలకు 17 పాఠశాలల నుండి 51 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, ప్రభుత్వ పాఠశాలల తెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ అన్నారం ప్రథమ స్థానం వెంపటి ద్వితీయ స్థానం ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పిహెచ్ఎస్ తుంగతుర్తి ప్రథమ స్థానం గొట్టిపర్తి ద్వితీయ స్థానం గురుకుల విభాగంలో టిజీఆర్ఎస్ బాలుర గురుకుల పాఠశాల ప్రథమ స్థానం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. వీరికి మండల కేంద్రంలోని మణికంఠ బుక్ స్టాల్ యజమాని తొట్ల సుధాకర్ బహుమతులు ప్రధానం చేయగా వాటిని మండల విద్యాశాఖ అధికారి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెకుముకి కన్వీనర్ ఎడ్ల గోపయ్య మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం...... కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ...



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ చెందిన హౌవెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,సీనియర్ నాయకులు,కాలనీ వాసులు గురువారం హౌగచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని హౌకార్పొరేటర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ హౌసమస్య చర్యలు తీసుకోవాలని హౌఅసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని ,మెరుగుపరచాలని విద్యుత్ సమస్యలను మరియు విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరగా.. హౌ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. కాలనీ వాసులకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం హౌకాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ గారు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని కార్పొరేటర్ గారు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు నాయక్,శ్రీనివాస్, నరసింహ స్వామి, బాలకృష్ణ, వేంకటేశ్వర రెడ్డి, నారాయణ, కృష్ణ,లాల్ సింగ్,విజయ్,హీర్య,మోహన్ బాబు, వెంకటేష్ నాయక్, రాజు, సురేష్,గోపాల కృష్ణ, సత్యనారాయణ రాజు, కళ్యాణ్ నాయక్, రమేష్, హసన్ భాయ్,ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాలా విస్తరణ పనులను వేగవంతం చేయాలి.... పీఏసీ ఛైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : నాలా విస్తరణ హౌపనులను త్వరితగతిన పూర్తి చేయాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ హౌఅధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫుర్ నగర్ కాలనీ జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు సైబర్ హిల్స్ నుండి వయా జనార్దన్ హిల్స్ యూరో కిడ్స్ స్కూల్ వరకు 25 కోట్ల 41 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న నాలా విస్తరణ పనులను గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఆదిలాకారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌవర్షాకాలంలో వరద నీరు కాలనీలను ముంచెత్తుతున్నాయని సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపడుతున్నామని హౌభవిష్యత్తు లో వరద సమస్య మళ్ళీ పునరావృతం




కాకుండా పటిష్ట చర్యలు తీసుకొని నాల విస్తరణ పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. నాలా విస్తరణ పనులను పూర్తి చేసి వరదతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముంపు గురికాకుండా చూకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట జిహెచ్ఎంసి అధికారులు హౌడీఈ హౌఆనంద్ ,ఏఈ హౌజగదీష్, కాంట్రాక్టర్ పీఎస్ హౌరెడ్డి, తదితరులు ఉన్నారు

# రంగు వీరస్వామి కి ఘనంగా వీడ్కోలు సమావేశం.



బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి రంగు వీరస్వామి గారినీ శాలువాతో సత్కరించి ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అతను మున్సిపల్ కార్పొరేషన్ లో చేసిన సేవలను కొనియాడారు. ఈ సమావేశం లో కమిషనర్ మరియు మేనేజర్ డి ఇ, ఆర్ ఓ సానిటేషన్ ఇన్స్పెక్టర్స్ మరియు అధికారులు. టౌన్ ప్లానింగ్ చైన్ మెన్స్, ఇంజనీరింగ్ విభాగం, రెవిన్యూ బిల్ కలెక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్



నమస్తే హైదరాబాద్ : తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్లో డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ మధ్యాహ్నం భోజనం, సరుకులు, కూరగాయలు ,రేషన్ సరుకులను, క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరగతి గదులను పర్యవేక్షించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసే సిలబస్, ప్రాక్టికల్స్, స్టడీ అవర్స్, మొదలైన విషయాల ను చర్చించి, అనంతరం టీచర్లతో సమావేశమై పదవ తరగతి, ఇంటర్మీడియట్, విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ మంజరి, రవికుమార్, రాము, ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు, మహేష్, నవీన్, సునీత, సత్య సిద్ధార్థి, కార్తీక్ ,చంద్రారెడ్డి ,మధు, తదితరులు, ఉన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాల నిర్వహిస్తున్నారని విద్యాధికారికి పిర్యాదు ..!

నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : విద్యాశాఖ నుంచి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నారని మోషన్ హైదరాబాద్ ఫోల్కె స్కూల్ ప్రైవేట్ పాఠశాల హౌయాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బిజెవైఎం రాష్ట్ర నాయకులు హౌరాగిరి సాయిరాం గౌడ్ గురువారం మండల విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ అక్రమంగా తరగతులు నిర్వహిస్తున్నారని దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని దీంతో తక్షణమే హౌ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని హౌసాయిరాం గౌడ్ హౌమండల విద్యాధికారినీ కోరారు



# మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం





నమస్తే హైదరాబాద్ : ఉత్తర తెలంగాణలోని మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.బి. చౌరస్తాలో 300 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి రాష్ట్ర ఐ.టి.,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్స్ %ం% కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి. ఎం.డి. హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, తెలంగాణ మినిమమ్ వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. సులేమాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని, ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు మంచి ఆలోచన అని, పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు. వైద్య సేవల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా 90 శాతం వైద్యం ఇదే ప్రాంతంలో ఉచితంగా అందించి ప్రజలలో భద్రత, నమ్మకం కలిగిస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 6 పడకలను 30 పడకలకు అప్ గ్రేడ్ చేయడంతో పాటు మరిన్ని ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో 7 వేలకు పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సుమారు 54 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అత్యవసర సేవల సమయంలో వేగవంతమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్స్ సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, గిరిజన ప్రాంతాలలో 2, మండలానికి 1 చొప్పున అందించేందుకు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ప్రతి 30-35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాపాయానికి గురి కాకుండా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో అంబులెన్సు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని కిడ్నీ డయాలసిస్ కేంద్రంలో 10 పడకలను 30 పడకలకు పెంచడంతో పాటు డయాబెటిక్ వ్యాధిగ్రస్తుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో అదనంగా 29 ఉప కేంద్రాల ఏర్పాటుతో పాటు మంచిర్యాల నియోజకవర్గంలోని వెంకట్రావుపేట, చెన్నూర్ నియోజకవర్గంలోని అంగ్రాస్ పల్లి లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉత్తర తెలంగాణలో 4 క్యాన్సర్ కేంద్రాలు, వస్కులర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు వైద్య సేవలను సంపూర్ణంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేసి సమాజంలో అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో జవాబుదారీగా ఉండాలని, సిద్ధాంత పరంగా సమాజ అభివృద్ధిలో భవిష్యత్తు నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. మంచిర్యాలలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా 7 నియోజకవర్గాలు, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్, ఇతర రాష్ట్రాల నుండి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలకు భారం కాకుండా ఉచితంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యులు,సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అకుంఠిత దీక్షతో ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని,మంచిర్యాలలో వరద ప్రభావిత ప్రాంతాలు ముంపుకు గురికాకుండా 262 కోట్ల రూపాయల వ్యయంతో కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని,40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అభివృద్ధి చేసి నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం క్రింద అంతర్గత రహదారులను నిర్మిస్తూ మండల,జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయడం ద్వారా వేగవంతమైన అభివృద్ధికి బాటలు వేస్తున్నామని తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధికి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో మొదటిసారిగా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ప్రజలకు మందులను అందుబాటులో ఉంచేందుకు డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలుకు ఆర్థిక క్రమశిక్షణతో చర్యలు చేపడుతున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, వసతి గృహ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. 2 లక్షల రూపాయల రుణమాఫీలో భాగంగా రైతులకు 3 విడతలలో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ క్రింద అందించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించామని, 800 మెగావాట్ల సామర్థ్యంతో 3 పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను సరిచేసి ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దాదాపు 15 లక్షల మందికి ఉపయోగపడుతుందని, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగులు నిరుత్సాహ పడొద్దు,

## దివ్యాంగులతో కలిసి క్రీడల్లో పాల్గొన్న కలెక్టర్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నమస్తే హైదరాబాద్ : ఉత్సాహంగా విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలు, షార్ట్ పుట్ క్రీడా పోటీలో పాల్గొన్న కలెక్టర్,

ప్రస్తుత కాలంలో దివ్యాంగులమని నిరుత్సాహపడొద్దని, వికలత్వం అనేది శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.

డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి దివ్యాంగుల క్రీడలను ప్రారంభించారు. డీడబ్ల్యూవో రాజేశ్వరి, సంబంధిత అధికారులు దివ్యాంగులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రై సైకిల్ పరుగు, చేస్, క్యారమ్, షార్ట్ పుట్ ఆటల పోటీలు నిర్వహించగా కలెక్టర్ దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు షార్ట్ పుట్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... దివ్యాంగులు ఇతరులకు ఏవిధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతీ ఏడాది డిసెంబర్ మూడో తేదీన జరుపుకుంటారు. ఈ ఏడాది కూడా దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిందనీ,. ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధపడతారని, లక్ష్య సాధనలో అది వైకల్యం మాత్రమే తప్ప అసాధ్యమైనది కాదని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల పట్టుదల, ఆత్మస్థైర్యాన్ని సాధారణ ప్రజలు సైతం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల మెరుగైన జీవనానికి ఎంతో కీలకం అయిన విద్యా, ఉపాధి, ఆరోగ్యం, సంరక్షణ, సాంకేతికరంగాల్లో వారికి అవకాశాలు ఉండాలని . తద్వారా దివ్యాంగుల సాధికారతకు శ్రీకారం చుట్టాలని తెలిపినారు . క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు, పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాషిని, జిల్లా దివ్యాంగుల సంఘం సభ్యులు, దివ్యాంగులైన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

# నేడు రామన్నగూడలో అయ్యప్ప మహా పడిపూజ




నమస్తే హైదరాబాద్ : చేవెళ్ల మండల పరిధి రామన్నగూడ గ్రామంలో నేడు (శుక్రవారం) అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు పెద్దొళ్ల దయాకర్ తెలిపారు. ఈ పూజా కార్యక్రమానికి మండల పరిధిలోని అయ్యప్ప మాలధారులు హాజరై పూజల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సినిమా




## కిస్సిక్ సాంగ్ వచ్చేది అప్పుడే..



ప్రస్తుతం ఎక్కడ చూసిన పుష్ప 2 క్రేజ్ కనిపిస్తుంది. డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రూపొందించిన ఈ సినిమా డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ క్రమంలోనే ఈ మూవీ ప్రమోషన్స్ మరింత వేగవంతం చేసింది చిత్రయూనిట్. ఇప్పటికే బీహార్ లోని పాట్నాలో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఏరేంజ్ లో సక్సెస్ అయ్యిందో చెప్పక్కర్లేదు. దాదాపు 2 లక్షలకు పైగా ఈ ఈవెంట్లో పాల్గొన్నారు. ఇక ట్రైలర్ తోనే ఈ మూవీపై మరింత హైప్ క్రియేట్ అయ్యింది. ఇందులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా, ఫహద్ ఫాజిల్ చేయబోయే మాస్ జాతర చూసేందుకు అడియన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పుడు అందరి దృష్టి పుష్ప 2లోని స్పెషల్ సాంగ్ పైనే పడింది. ఇందులో వచ్చే కిస్సిక్ అనే స్పెషల్ పాటలో శ్రీలీల నటించింది. గతంలో పుష్ప ది రైజ్ చిత్రం ఊ అంటావా మావ ఊహు అంటావా అంటూ ప్రత్యేక పాటలో దుమ్మురేపింది హీరోయిన్ సమంత. దీంతో ఇప్పుడు కిస్సిక్ స్పెషల్ సాంగ్ లో శ్రీలీల ఎలాంటి మ్యాజిక్ చేయనుందో చూసేందుకు అడియన్స్ ఎదురుచూస్తున్నారు. అయితే ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ పాటలో బన్నీతో కలిసి శ్రీలీల దుమ్మురేపిందని అంటున్నారు. అలాగే దేవి శ్రీ ప్రసాద్ ఇప్పటివరకు ఇచ్చిన స్పెషల్ సాంగ్స్ లో ఇదే ది బెస్ట్ అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ పాటను ఈనెల 23న విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. అలాగే ఈనెల 24న చెన్నైలోని భారీ ఈవెంట్ నిర్వహించనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ ఈవెంట్ కంటే ముందే కిస్సిక్ అంటూ సాగే స్పెషల్ పాటను విడుదల చేయాలని భావిస్తుందట మూవీ టీంఈ విషయంపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని ప్రచారం నడుస్తుంది. పుష్ప 2 ఫైర్ కాదు.. వైల్డ్ ఫైర్ అంటూ ట్రైలర్ తో అంచనాలు పెంచేసింది చిత్రయూనిట్. ఇక ఇప్పుడు కిస్సిక్ సాంగ్ అంటే మాస్ కాదు.. వైల్డ్ మాస్ అన్నట్లుగా ఉండబోతుందట. ఇందులో బన్నీ, శ్రీలీల ఊర మాస్ స్టెప్పులతో రచ్చ చేయనున్నారని సమాచారం. పుష్ప 2పై యావత్ ప్రపంచవ్యాప్తంగా భారీ హైప్ నెలకొంది. ఇప్పటికే అమెరికాలో ప్రీ బుకింగ్స్ సేల్స్ లో రికార్డ్స్ సృష్టిస్తుంది ఈ మూవీ. త్వరలోనే తెలుగు రాష్ట్రాల్లో ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్స్ వేయనున్నారనే ప్రచారం కూడా జరుగుతుంది.

## ఈ లక్షణాలు కనిపిస్తుంటే జాగ్రత్త సుమా..



దేశంలో పెరుగుతున్న రకరకాల వ్యాధుల మధ్య విటమిన్ %దీ%12 లోపం కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద సమస్యగా మారింది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం దేశంలో 30 శాతం మంది ఈ విటమిన్ లోపంతో బాధపడుతున్నారు. తప్పుడు ఆహారపు అలవాట్లు, చెడు జీవనశైలి, జంక్ ఫుడ్ తినే అలవాటు పెరగడం ఈ విటమిన్ లోపానికి ప్రధాన కారణాలు. విటమిన్ బి 12 లోపం చాలా సాధారణమైంది. ఇప్పుడు వైద్యులు దాదాపు ప్రతి వ్యక్తి కనీసం 6 నెలలకు ఒకసారి పరీక్ష చేయించుకోవాలని సలహా ఇస్తున్నారు. ఎందుకంటే ఈ విటమిన్ లోపం ఉంటే శరీరంలో అనేక రకాల వ్యాధులకు వెల్కమ్ చెప్పినట్లే అంటున్నారు.అమెరికన్ సొసైటీ ఆఫ్ హెమటాలజీ ప్రకారం విటమిన్ %దీ%12 లోపం శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ విటమిన్ లోపం అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ బి 12 తక్కువగా ఉంటే శరీరంలో ఎర్ర రక్త కణాలు కూడా తగ్గడం ప్రారంభిస్తాయి. కొంతమందికి మెగాలోబ్లాస్టిక్ అనీమియా కూడా ఉంటుంది. ఇందులో పెద్ద ఎర్ర కణాలు ఏర్పడతాయి. ఇవి శరీరానికి మేలు చేయవు. విటమిన్ %దీ%12 లోపం ప్రధాన లక్షణం రక్తహీనత. రక్తహీనత కారణంగా శరీరంలో రక్తం లోపం ఏర్పడుతుంది.. ఇది ప్రమాదకరం కావచ్చు.

విటమిన్ %దీ%12 లోపం మెదడు వ్యాధులు

విటమిన్ బి12 లోపం వల్ల నరాల సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఢిల్లీలోని జిటిబి ఆసుపత్రిలోని మెడిసిన్ విభాగంలో డాక్టర్ అజిత్ జైన్ చెబుతున్నారు. ఈ విటమిన్ లోపం జ్ఞాపకశక్తి కోల్పోవడానికి కారణం కావచ్చు. విటమిన్ బి 12 లోపంతో బాధపడుతున్న కొంతమంది పెరిఫెరల్ న్యూరోపతికి కూడా గురవుతున్నారు. ఇది నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. విటమిన్ లోపం వల్ల డిమెన్షియా వచ్చే ప్రమాదం కూడా ఉంది.

2021లో జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. విటమిన్ %దీ%12 లోపం వృద్ధాప్యంలో చిత్తవైకల్యానికి కారణమవుతుంది. దీని వల్ల మతిమరుపు వస్తుంది. జ్ఞాపకశక్తి క్షీణించడం ప్రారంభమవుతుంది. ఇది వివిధ మార్గాల్లో మెదడును ప్రభావితం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో వృద్ధులలో పార్కిన్సన్స్ వ్యాధి ప్రమాదం కూడా పెరుగుతుంది.

విటమిన్ %దీ%12 లోపం కూడా ఆందోళన, నిరాశకు కారణమవుతుందని అనేక పరిశోధనలు చూపిస్తున్నాయి. ఇలాంటి కేసులు కూడా ప్రతి సంవత్సరం భారీగా నమోదవుతున్నాయి.

విటమిన్ బి12 లోపమే చర్మం, జుట్టు సమస్యలకు కారణం

ఢిల్లీలోని ఆర్ఎమ్ఎల్ హాస్పిటల్‌లోని డెర్మటాలజీ విభాగం మాజీ అధిపతి డాక్టర్ భావుక్ ధీర్ మాట్లాడుతూ.. చర్మ లేదా జుట్టు సమస్యలతో తన వద్దకు వచ్చే రోగులందరికీ విటమిన్ బి 12 పరీక్ష చేయించుకోవాలని తాను సలహా ఇస్తున్నాను..వీరిలో చాలా మందికి ఈ విటమిన్ లోపం ఉందని ఆ పరీక్షలో తేలినట్లు చెప్పారు.

విటమిన్ %దీ%12 లోపం చర్మం, జుట్టు రెండింటినీ ప్రభావితం చేస్తుందని డాక్టర్ ధీర్ వివరించారు. ఇది చర్మం పొడిబారడం, జుట్టు రాలడం వంటి సమస్యలను కలిగిస్తుంది. విటమిన్ %దీ%12 లోపం ఉదరకుహర వ్యాధి, క్రోన్'స్ వ్యాధి వంటి జీర్ణవ్యవస్థ సమస్యల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

విటమిన్ %దీ%12 లోపం గుండె జబ్బులు, మధుమేహం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ఇటువంటి సందర్భాలు చాలా అరుదుగా ఉన్నప్పటికీ ఈ విటమిన్ లోపం వల్ల ఈ సమస్యలు తలెత్తుతాయి.

## మార్కెట్లోకి ఫింగర్‌ప్రింట్ లాక్స్..



తాళం కీ ఎక్కడ పోతుందో చాలా సార్లు మనకు తెలియదు. అటువంటి పరిస్థితిలో ప్రజలు బలవంతంగా తాళం పగలగొట్టవలసి వస్తుంది. ఇంటి భద్రత, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇప్పుడు ఫింగర్‌ప్రింట్ బయోమెట్రిక్ ప్యాడ్‌లాక్‌లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఈ లాక్ సిస్టమ్ మీ వేలిముద్రలతో లాక్‌ని తెరుస్తుంది. అంటే మీ వద్ద కీ లేకున్నా వేలిముద్రతో తాళాన్ని ఓపెన్ చేసుకోవచ్చు. కీ మార్చిపోవడం, కీ పోవడం లాంటి బాధ ఉండదు.ఈ ఫింగర్ ప్రింట్ ప్యాడ్‌లాక్ 10 వేలిముద్రలకు మద్దతు ఇస్తుంది. అంటే మీ ఇంటిలోని 10 మంది సభ్యులు తమ వేలిముద్రలను కనెక్ట్ చేయవచ్చు. దీని ప్రయోజనం ఏమిటంటే, లాక్‌ని అన్‌లాక్ చేస్తున్నప్పుడు ఒక సభ్యుడు అందుబాటులో లేకుంటే, మరొకరు దానిని సులభంగా తెరవగలరు. ఈ లాక్ మీకు సాధారణ లాక్ కంటే కొంచెం ఎక్కువ ఖర్చు అవుతుంది. ధర గురించి చెప్పాలంటే, దీని అసలు ధర రూ.6,999. కానీ మీరు అమెజాన్ నుండి కేవలం రూ.3,690కి కొనుగోలు చేయవచ్చు.ఈ ఫింగర్ ప్రింట్ ప్యాడ్‌లాక్ మీ పనిని సులభతరం చేస్తుంది. దాని సహాయంతో మీరు మీ ఇంటిని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఎక్కడికైనా సౌకర్యవంతంగా ప్రయాణించవచ్చు. ఇది ఒకేసారి ఇద్దరు వ్యక్తుల వేలిముద్రలను జోడించగలదు. అదనంగా ఇది %ఖుదీ% కేబుల్ ద్వారా ఛార్జ్ చేయవచ్చు. ధర గురించి చెప్పాలంటే, దీని అసలు ధర రూ. 3,299. కానీ మీరు అమెజాన్ నుండి కేవలం రూ.1,549కి కొనుగోలు చేయవచ్చు.మీరు మీ ఫోన్ నుండి ఈ వేలిముద్ర ప్యాడ్‌లాక్‌ను కూడా నియంత్రించవచ్చు. దీని కోసం, మీరు %+శీశీస్త్రశ్రీవ ూశ్రీఖిఎ సోశీవ% లేదా %ూజూజూశ్రీవ ూజూజూ సోశీవ% నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీ ఫోన్ నుండి లాక్ సిస్టమ్‌ను ఉపయోగించుకోవచ్చు. దీని ధర గురించి చెప్పాలంటే, ఈ లాక్ ప్యాడ్ అసలు ధర రూ.9,500. 6,990కే అమెజాన్ నుంచి కొనుగోలు చేయవచ్చు.

## ఆస్ట్రేలియా మీదే ఒత్తిడి- వసీం జాఫర్..




బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభమవుతుండగా, భారత్, ఆస్ట్రేలియా జట్లపై అంచనాలు, ఒత్తిడి చర్చకు కారణమయ్యాయి. పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో ప్రారంభమవుతున్న ఐదు టెస్టుల సిరీస్ కోసం క్రికెట్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. భారత్ తన గత నాలుగు బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లను విజయవంతంగా గెలుచుకుంది, అందులో రెండు విజయాలు ఆస్ట్రేలియాలోనే సాధించింది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా జట్టు ఈ సిరీస్‌ను గెలిచి గతంలో వారి ఆధిపత్యాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఈ క్రమంలో, మాజీ క్రికెటర్లు వసీం జాఫర్, మైఖేల్ వాన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమ్ ఇండియా స్వదేశంలో తమ చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ, మాజీ క్రికెటర్ వసీం జాఫర్ టీమిండియా కంటే ఆస్ట్రేలియా పైనే ఒత్తిడి ఉంటుందన్నారు. టెస్టుల్లో ఇండియా ఆస్ట్రేలియాపై మంచి రికార్డ్‌ను కొనసాగిస్తోంది. ఆస్ట్రేలియాపై భారత్ కంటే ఎక్కువ ఒత్తిడి ఉంది. 10 సంవత్సరాలలో వారు భారత్‌ను ఓడించలేదు. స్వదేశంలో వరుసగా పరాజయాలను ఎదుర్కొన్నారు. ఆసీస్ మరొక పరాజయం గనక చవిచూస్తే ఆస్ట్రేలియన్లకు నిద్రపట్టదని వసీం జాఫర్ అని జాఫర్ ట్వీట్ చేశాడు.జాఫర్ వ్యాఖ్యలపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ తనదైన శైలిలో ప్రతిస్పందించాడు. భారత్ కూడా గణనీయమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. న్యూజిలాండ్‌తో 0-3 వైట్‌వాష్ తర్వాత వారు మరో భారీ ఓటమిని టీమిండియా భరించే పరిస్థితిలో లేదని వాన్ ట్వీట్ చేశాడు. సిరీస్ తొలి టెస్టులో టీమ్ ఇండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ సేవలను కోల్పోనుంది. అతని స్థానంలో జస్ప్రీత్ బుమ్రా నాయకత్వం వహిస్తున్నాడు. అయితే, మిగతా మ్యాచ్‌లకు రోహిత్ తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఈ సిరీస్‌లో రెండు జట్లూ ఒత్తిడితో ముందుకు సాగుతున్నాయి. భారత్ తమ విజయ పరంపరను కొనసాగించాలనుకుంటే, ఆస్ట్రేలియా తమ గౌరవాన్ని నిలబెట్టుకోవాలని తహతహలాడుతోంది. ఈ పోరు రెండు మేటి జట్ల మధ్య జరగనుండటంతో అభిమానులకు మర్చిపోలేని క్షణాలను అందిస్తుందనడంలో సందేహం లేదు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మరోసారి క్రికెట్ ప్రపంచాన్ని ఊపేయడం ఖాయం.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 22-11-24 (4).pmd 4 11/22/2024, 1:32 AM